# భారతీయ జనతా పార్టీ

మార్చ్ 07, 2013

## బీజేపి జాతీయ సంవాద్దాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జవదేకర్ గారి పత్రికా ప్రకటన

### సిటిజెన్స్ చార్టర్ బిల్లు 2011

సిటిజెన్స్ చార్టర్ బిల్లు 2011 (పౌరులకు అందుబాటులో ఉండే సేవల సదుపాయాలపై ఆదేశం) ను కాబినెట్ కమిటీ ఆమోదించడం రాష్ట్రాల పరిధిలోనికి చొరబడడమే, ఆ ఆమోదంవలన అదేశానుసారం అన్నీ రాష్ట్రాలూ ఒకే విధమైన చట్టాన్ని ప్రవేశపెట్టాలి. సిటిజెన్స్ చార్టర్ ను, ప్రజా సేవల గారంటీ యాక్టును ఇప్పటికే 10 రాష్ట్రాలలో ఆమోదించదం జరిగింది. జమ్మూ‑కాశ్మీరు, ఢిల్లీ, బీహారు, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్తాన్, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ చట్టాలు ఇప్పటికే ఉన్నాయి. ఆ రాష్ట్రాలలో ఎక్కువభాగం, కేంద్రంలో తలపెట్టిన చట్టం కంటే మంచి అంశాలను కూడా పొందుపరిచాయి.

రాజ్యాంగంలోని లిస్టు‑2 లోని అంశం నం. 41 రాష్ట్రాలకు వాటి ప్రజాసేవలపై చట్టాలు చేసే అధికారాన్ని స్పష్టంగా ఇచ్చింది. అందువలన, కేంద్ర ప్రభుత్వం లిస్టు‑3 లోని అంశం నం. 8 క్రింద సిటిజెన్స్ చార్టర్ బిల్లుకు బలాన్ని ఇవ్వడానికి ప్రయత్నించడం ప్రధానముగా భారత రాజ్యాంగంలోని సంయుక్త పాలనా విధానంపై దాడిగా పరిగనించవచ్చు.

కేంద్ర ప్రభుత్వం సిటిజెన్స్ చార్టర్ ను కేంద్ర ప్రభుత్వ సేవలపై చట్టాన్ని చేయవచ్చు, చేయాలి కూడా, కానీ అది రాష్ట్రాల పరిధిని ఆక్రమించరాదు. ఎక్కువపక్షంలో కేంద్రం సలహా రూపంలో చట్టానికి నమూనాను తయారుచేసి ఇవ్వవచ్చు.

### జాతీయ జనాభా నమోదు సంస్థ

చివరుకి ప్రభుత్వం జాతీయ జనాభా నమోదు సంస్థ (ఎన్.పి.ఆర్.) పనిపూర్తి చేయడంలో వెనకపడిందని, ***ఆధార్ నుండి అందవలసిన బయోమెట్రిక్ సమాచారం ఇంకా అందనందున ఇది జరిగింది.*** పార్లమెంటులో అన్ స్టార్డ్ ప్రశ్న నం. 995కు 06/03/2013 నాడు సమాధానమిస్తూ ఒక వివరణలో ఎన్.పి.ఆర్. ను సృష్టించేందుకు కాగితంపై సేకరించాల్సిన సమాచారాన్ని ఈ సంస్థ పూర్తి చేసినట్టు, దానిలో 2010 నాటి గృహ గుర్తింపు, గృహ లెక్కల వివరాలుకూడా ఉన్నాట్టు చెప్పింది. దాదాపు 26 కోట్ల అప్లికేషన్ల ఎన్.పి.ఆర్. వివరాలను స్కాన్నింగు చేయడముకూడా పూర్తి అయ్యింది. 114 కోట్లకు పైబడా రికార్డుల సమాచారం కంప్యూటరులోకి ఎక్కించే పనికూడా పూర్తయ్యింది. కానీ బయోమెట్రిక్ సమాచారం విషయంలో 11 కోట్ల వ్యక్తుల వివరాలు మాత్రమే ఇప్పటివరకు రికార్డులకు ఎక్కించడం జరిగింది.

ఈ సమాచారాన్ని బట్టి చూస్తే ఎన్.పి.ఆర్. పనిలోని అతి ముఖ్యమైన బయోమెట్రిక్ సమాచారం పనిలో ఆలస్యం అయ్యింది. చివరికి అందవలసినవి పౌరసత్వ రికార్డు, పౌరసత్వ కార్డు అందాలి. జాతీయ భద్రత పరంగా అది చాలా ముఖ్యమైన విషయం.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వం ఇప్పటివరకు బయోమెట్రిక్ సమాచారాన్ని 22 కోట్ల మంది దగ్గరే సేకరించినట్టు తెలిపింది. ఈ రెండు జవాబులను కలిపి చూసినా కూడా బయోమెట్రిక్ సమాచారం వలన ఎన్.పి.ఆర్. యొక్క పని వెనుకపడింది అనేది నిజం.

ఎన్.పి.ఆర్. ద్వారా పౌరసత్వం నమోదును పూర్తి చేయడానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి ప్రణాళిక ఉన్నదో వీలైనంత త్వరితంగా ప్రకటించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.

**(ఆర్.కె.సిన్హా)**

కార్యదర్శి

బీజేపి పార్లమెంటరీ పార్టీ